డీఎస్సీ రాతపరీక్షకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్, మార్చి 15: ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరయ్యే షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆశాఖ ఉపసంచాలకుడు నతానియేల్ తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డీఎస్సీకి హాజరుకాబోయే ఎస్సీ అభ్యర్థులు ఈనెల 26లోగా www.tsstudycircle.co.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

హెచ్‌పీఎస్‌కు విద్యార్థుల ఎంపిక

కలెక్టరేట్, మార్చి 15: ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివేందుకు జిల్లా నుంచి ఇద్దరు ఎస్సీ విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఒకటో తరగతిలో చదివేందుకు వీరిని లక్కీడ్రా ద్వారా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ ఎంపిక చేయగా, ఇక్కడ ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ నతానియేల్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 384 OF 2022
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
S.Srinivas & Others ...Opponents
NOTICE
To
O-2 KARNE VENKATESHAM, S/o. RANGAIAH, H.No.8-5-552/A, Pochamma Temple, Kothirampur Dist:Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 18-04-2024 for your appearance.On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 24 OF 2022
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
Kapil Traders & Others ...Opponents
NOTICE
To
O-1 KAPIL TRADERS, REP by. TEEGELA SAI BABU, H.No.1-5-437, Laxminagar Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 18-04-2024 for your appearance.On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
I, KORANDLA SANDHYA RANI, D/o. Anantha Reddy, R/o. 5-24/10/3/D, Govindpalli, Jagityal, TS, have Changed My Name as AMIREDDY LAVANYA, W/o. Ramanja Reddy.
NT-328409

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

- ఇది బీజేపీ, కాంగ్రెస్ పన్నాగమే
- కేసు విచారణలో ఉండగానే అరెస్ట్ చేస్తారా..?
- కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసేందుకే దుర్మార్గపు చర్య
- మండిపడుతున్న ప్రజాస్వామికవాదులు, బీఆర్ఎస్ శ్రేణులు
- జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు
- నేడు పెద్ద ఎత్తున ఆందోళనలు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కరీంనగర్, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కుట్రలో భాగమని మండిపడుతున్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈడీ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నా మహిళ అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారని, మహిళల హక్కులను కాలరాస్తున్నారని సుప్రీం కోర్టులో కవిత కేసు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రోజు కేసు విచారణ జరుగాల్సి ఉందని, కవిత తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 19కి వాయిదా పడిందని చెబుతున్నారు. ఇది విచారణ సాగుతుండగానే అరెస్ట్ చేయడం ఏంటని ప్రజాస్వామిక వాదులు ప్రశ్నిస్తున్నారు. ఈ అరెస్ట్ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని మరో పక్క న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక చోట కేసు నమోదై మరో చోట అరెస్ట్ జరిగినప్పుడు ట్రాన్సిట్ వారెంట్ పొంది అరెస్ట్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పట్టించుకోకపోవడం పూర్తిగా అప్రజాస్వామికని ఖండిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నయని, ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకురాలు కవితను కావాలనే వేధింపులకు గురి చేస్తున్నారని, శని, ఆదివారాలు సెలవు దినాలని తెలిసే శుక్రవారం ఉద్దేశ పూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అనుకూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్ర పన్ని అరెస్ట్ చేయించాయని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకుల కనుసన్నల్లోనే ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరించిందని ఆరోపిస్తున్నారు. అయినా అక్రమ కేసులు, అరెస్ట్‌లు తమకేమీ కొత్తకాదని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని స్పష్టం చేస్తున్నారు. అరెస్ట్‌ను ఖండిస్తూ శుక్రవారం రాత్రి జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శనివారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేసేందుకు సిద్ధమయ్యారు. కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొననున్నారు.

కచ్చితంగా కక్ష సాధింపే

కవిత అరెస్ట్ కచ్చితంగా కక్ష సాధింపే. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్కటై కవితను అరెస్ట్ చేయించినయి. ఒక మహిళగా మూడుసార్లు ఆమె ఈడీ విచారణకు హాజరయ్యారు. విచారణ పద్ధతి బాగా లేదని సుప్రీం కోర్టులో ఆమె పిటీషన్ వేశారు. అది విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేయడం ఏంటి? అందులో రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తున్నది. కవిత కేసుపై 19న సుప్రీం కోర్టులో విచారణ జరుగాల్సి ఉంది. ఈడీ అధికారులు అప్పటి వరకు ఆగలేరా..? కవిత ఏమన్న దేశం వదిలి వెళ్లి పోతున్నారా..? ఎప్పుడు విచారణ జరిగినా పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. కేసు పెండింగ్‌లో ఉండగా అరెస్ట్ చేయడం సుప్రీంకోర్టును ధిక్కరించడమే అవుతుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఆడబిడ్డను వేధించడమే అవుతుంది. అవమానించడం అవుతుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే ఈ చర్యకు పాల్పడింది. ఇంతకు ఇంత మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

- నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్సీ

ఇపుడు అరెస్ట్ చేయాలా..?

కవితను ఢిల్లీ లిక్కర్ కేసులో కావాలని ఇరికించారు. ఈ కేసులో ఎందరినో అరెస్ట్ చేశారు. ఈ రెండేళ్ల కాలంలో రాని అరెస్ట్ అవసరం ఇప్పుడే ఎందుకు వచ్చింది? పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో అరెస్ట్ చేసి బీఆర్ఎస్‌ను అబాసుపాలు చేయాలనే ఉద్దేశం నాయకుల్లో కనిపిస్తున్నది. కవిత అరెస్ట్‌తో కేసీఆర్ ఇమేజ్‌ను దెబ్బతీయాలనేది బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కుట్ర. అక్రమ అరెస్టులు, కేసులు మాకేమీ కొత్తకాదు. ఎలాంటి కేసులనైనా న్యాయపరంగా ఎదుర్కొంటాం. మా ప్రతిష్ట దెబ్బతీయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

- సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్యే

నేడు ఆందోళనలు చేస్తాం

కవిత అరెస్ట్ పూర్తిగా అప్రజాస్వామికం. కక్ష సాధింపునకు పాల్పడి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ భావిస్తున్నది. రాష్ట్రంలో ఆ పార్టీకి అభ్యర్థులు దొరకని నేపథ్యంలో బీఆర్ఎస్‌ను డిస్టర్బ్ చేయాలని ఈ అనైతిక చర్యకు పాల్పడింది. ఇలాంటి సమయంలో కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలి. శాంతియుతంగా నిరసనలు తెలుపాలి. అరెస్ట్‌కు నిరసనగా శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తాం. కేసులు, అరెస్ట్‌లు, జైళ్లు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు కొత్తేమీ కాదు. ఎలాంటి కేసులనైనా న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నం.

- జీవీ రామకృష్ణారావు, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు

శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

నగరంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 15: నగరంలోని శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వాటికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. నగరంలోని 1, 10వ డివిజన్లలో రూ.42 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం మేయర్ ప్రారంభించి. మాట్లాడారు. నగరంలోని కొత్త కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, ఆకుల నర్మద, ఆనంద్, స్థానిక ప్రజలు, నగరపాలక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

చిగురుమామిడి, మార్చి 15: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. కాగా, గత సమావేశం దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చిన పలు సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ప్రతిజ్ఞ చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కలెక్టరేట్, మార్చి 15: నిర్దేశించిన మేరకు ఆహారంలో పోషకాలు లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు పోషకాహారం తీసుకుని, తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అంగన్‌వాడీ టీచర్ నయూమ నీసా బేగం సూచించారు. నగరంలోని కార్గానాగడ్డలో గల రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు గర్భిణులు, బాలింతలను సన్మానించారు. సమావేశంలో తల్లులు, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు పీ అనిత, పీ రమ తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసం

పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గన్నేరువరం, మార్చి15: మండలంలోని హన్మాజిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసీడీఎస్ ఏసీడీపీవో అరవింద, తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రాత్ సుల్తానా, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఆశ కార్యకర్త రజియాబేగం, అంగన్‌వాడీ టీచర్స్ హేమలత, నిర్మల, సునీత, తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

బహుమతులు పొందిన విద్యార్థులతో నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి

రామడుగు (చొప్పదండి) మార్చి15: విద్యార్థులకు వివిధ కళలపై అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని కెప్టెన్ బీ మధుసూదన్‌రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దేశరాజ్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ప్రేరణ పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను మాత్రమే సాధన చేయకుండా సమాజంలోని మార్పులపై అవగాహన కలిగిఉండాలన్నారు. తర్వాత కృషి రత్న అవార్డు గ్రహీత మధుసూదన్‌రెడ్డిని సన్మానించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సాయి ఆలయ హుండీ ఆదాయం రూ. 4.73 లక్షలు

కమాన్‌చౌరస్తా, మార్చి 15 : జిల్లా కేంద్రంలోని సాయినగర్ సాయిబాబా ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించగా, రూ. 4,73,071 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో మారుతి పేర్కొన్నారు. అలాగే, బస్టాండ్‌లోని సాయిబాబా పటం వద్ద గల హుండీని లెక్కించగా రూ. 43,564 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది గుడికాడి శ్రీనివాస్, పిట్టల అంజయ్య, గోవిందపతి సేవకులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

హుజూరాబాద్, మార్చి 15: మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఆస్తి, నల్లా ఇతరత్రా పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక కోరారు. ప న్నుల వసూలులో భాగంగా మున్సిపల్ అధికారులు శుక్రవారం చైర్‌పర్సన్ ఇంటికి వెళ్ల గా ఆమె ఆస్తి, నల్లాపన్నులు చెల్లించి మాట్లాడారు. ఇక్కడ వార్డు అధికారి రజిత, బిల్ కలెక్టర్ మొగిలి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం దుస్తుల వితరణ

వీణవంక, మార్చి 15: వల్భాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి వడ్డపల్లి రాజగోపాల్ తన తండ్రి మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు వీరయ్య జ్ఞాపకార్థం శుక్రవారం సుమారు 30 మంది డప్పు కళాకారులకు దుస్తులు (యూనిఫామ్స్) వితరణ చేశారు. ఇక్కడ నాయకులు కల్వల సదాశివరెడ్డి, కామిడి శ్రీపతి రెడ్డి, పీ గట్టయ్య, పీ తిరుపతిరెడ్డి, మల్లేశ్, జీడీ తిరుపతి, అందె కుమార్, పోశెట్టి, శ్రీనివాస్, వెంకటరమణ ఉన్నారు.

ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా మల్లేశం

తిమ్మాపూర్, మార్చి15: తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన సంగుపట్ల మల్లేశం నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కోసం పాటుపడాలని ఆయనకు సూచించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు నగునూరు చందు, శిలుముల సంజు, కొండి సత్యం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, మార్చి15: ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కురుమ కులస్తుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిలా అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కురుమ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గొల్ల, కురుమలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ పదవిని ఈసారి కురుమ కులస్తులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

కలెక్టరేట్, మార్చి 15: పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని డీఆర్వో పవన్‌కుమార్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్వీప్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాలేజీల్లో విద్యార్థులను, మహిళా సంఘాల్లోని మహిళలను చైతన్యపరిచేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో రవీందర్, మెప్మా పీడీ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈవో జనార్దన్‌రావు, డీడబ్ల్యూవో ఎం సరస్వతి, డీఎంహెచ్‌వో డా.సుజాత, ఎన్‌వైకే కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్‌ను అగ్రగామిగా నిలుపుతాం

- మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కళాశాలను నిర్మిస్తాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- కొత్తపల్లిలో వైద్య కళాశాల, మొగ్దుంపూర్‌లో అగ్రీకల్చరల్ కాలేజీ, ఉప్పరమల్యాలలో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

మెడికల్ కళాశాల నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, జడ్పీ చైర్‌పర్సన్ విజయ

విద్యానగర్/ కరీంనగర్ రూరల్/గంగాధర/ మార్చి 15: కరీంనగర్ జిల్లాను అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలో 25 ఎకరాల్లో రూ.150 కోట్లతో నిర్మించనున్న మెడికల్ కాలేజీ, మొగ్దుంపూర్‌లో జ్యోతిబాపూలే గురుకుల బాలికల వ్యవసాయ కళాశాల, గంగాధర మండలం ఉప్పరమల్యాలలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, జడ్పీచైర్‌పర్సన్ విజయతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయాచోట్ల మంత్రి మాట్లాడారు. మెడికల్ కాలేజీ కోసం దీక్ష చేశానని, ఇప్పుడు తానే శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. స్వామినాథన్ స్ఫూర్తితో వ్యవసాయంలో సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించాలని అగ్రీ కాలేజీ విద్యార్థులకు సూచించారు. మాజీ మంత్రి గంగుల కృషితోనే వ్యవసాయ కళాశాల మంజూరైందని, ఆయన కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటే బాగుండేదన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనుల విషయంలో అందరిని కలుపుకొని పోతామని చెప్పారు. కరువుకు కాంగ్రెస్సో, మరేపార్టో కారణం కాదని, గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు కురువకపోవడమేనని పేర్కొన్నారు. కాగా, మొగ్దుంపూర్‌లో పలువురు రైతులు పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరందించాలని మంత్రిని కోరారు. ఇందుకు స్పందిస్తూ ప్రాజెక్టుల్లో నీటి నిల్వల వివరాలను తెలుసుకున్న తర్వాత అధికారికంగా ప్రకటిస్తామన్నారు. తదనంతరం సాగు అవసరాలకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న రైతాంగానికి అండగా నిలువాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉన్నదన్నారు. కార్యక్రమాల్లో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, ఎంపీపీ పిల్లి శ్రీలత, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శీల లక్ష్మీనారాయణ, దవాఖాన సూపరింటెండెంట్ వీరారెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సైదులు, కరీంనగర్ ఆర్డీవో మహేశ్, ఈఈ అనిత, బీసీడీవో డీడీ అనిల్, ప్రకాశ్, గ్రామ ప్రత్యేకాధికారి సత్యం, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు దామరపల్లి పుష్ప, ముద్దం జమున, కాంగ్రెస్ నేతలు పురుమల్ల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్‌రెడ్డి, పురుమల్ల మనోహర్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

ఖాజీపూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

కొత్తపల్లి, మార్చి 15 : ఖాజీపూర్ (సాయినగర్) గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన వెంట ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో కే మహేశ్వర్, ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానలో కార్పొరేట్ వైద్యం

- ఇద్దరికి తుంటి, మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

సుభద్రతో వైద్యులు, సిబ్బంది

శాంతమ్మ

విద్యానగర్, మార్చి 15 : కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్యం అందిస్తున్నారు డాక్టర్లు. పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఖరీదైన శస్త్ర చికిత్సలు చేస్తూ సర్కారు వైద్యంపై నమ్మకాన్ని పెంచుతున్నారు. ఇదే కోవలోనే ఇద్దరు మహిళలకు తుంటి, మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు చేయగా, వారి కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాలు ఇవి.. మహబూబాబాద్‌కు చెందిన సుభద్ర (45) తన పది సంవత్సరాల వయస్సులో కింద పడడంతో తుంటి విరిగింది. అలాగే వెల్గటూర్‌కు చెందిన శాంతమ్మ పదేళ్ల నుంచి మోకాలు కీళ్లు అరగడంతో నడవలేని పరిస్థితికి చేరువైంది. ఈ క్రమంలో వారు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో సంప్రదించగా, రూ. లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలుపడంతో అంత డబ్బులు పెట్టుకునే స్థితి లేకపోవడంతో మిన్నకుండిపోయారు. మీడియా ద్వారా కరీంనగర్ జనరల్ హాస్పిటల్‌లో తుంటి, మోకాలు కీలు మార్పిడిలు చేస్తున్నారనే సమాచారంతో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డిని సంప్రదించారు. వెంటనే ఆయన ఆదేశాలతో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నారగోని కుమార్‌గౌడ్ సుభద్రకు తుంటి మార్పిడి, శాంతమ్మకు మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం వారు పూర్తిగా కోలుకున్నారు.

నిరంతరంగా శస్త్రచికిత్సలు

కార్పొరేట్ దవాఖానలో రూ.లక్షల్లో ఖర్చు అయ్యే ఇలాంటి శస్త్రచికిత్సలు ఉచితంగా నిరంతరంగా చేస్తున్నాం. అత